* మద్దతు ధర 17% వ్యవసాయ ఉత్పత్తులకే!
* యూఎస్‌లో రెండు ఇండియన్ వీసా సెంటర్లు
* 5 యూట్యూబ్ చానెళ్లను రద్దు చేయించిన 'మా'
* తోక చుక్కలు ఢీ కొట్టడంవల్లే భూమిపై నీరు
* ఇంకుడు గుంతలో కండ్లు చెదిరే గుప్తనిధి

..లోపలి పేజీల్లో


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 14.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 39 ॥ వెల (Price) రూ.8.00

అష్టమి

ఆదివారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి సాయంత్రం 5-27 వరకు. నక్షత్రం: చిత్త రాత్రి 10-07 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-16 నుంచి మర్నాడు ఉదయం 6-02 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-15 నుంచి సాయంత్రం 6-53 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-08 నుంచి సాయంత్రం 6-01 వరకు. అమృతకాలం: పగలు 2-28 నుంచి సాయంత్రం 4-44 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు పెంచాలని నినదిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అభ్యర్థులు

## ఏ పరీక్షా రాయనివారే దీక్ష చేస్తుండ్రు



దీక్ష చేస్తున్న ముగ్గురిలో ఏ ఒక్కరూ పరీక్ష రాయడం లేదు. ఏ పరీక్షరాయనోళ్లు, ఏ ఉద్యోగానికి పోటీ పడనోళ్లు పరీక్షల వాయిదా కోసం దీక్ష చేస్తున్నరు. ఓ కోచింగ్ సెంటర్ యాజమానే నిరాహార దీక్షకు దిగిండు. ఆయన హాల్‌టికెట్ తీయుండ్రని అధికారులను అడిగితే ఆయనకో కోచింగ్ సెంటర్ ఉన్నది. రెండు నెలలు డీఎస్సీ వాయిదా వేస్తే వందల కోట్ల లాభం వస్తుండె.. 2 నెలల్లో కోట్ల ఆదాయం దెబ్బతీశారన్న అక్కసుతోనే దీక్షచేస్తున్నడని చెప్పిండ్రు. ఇంకొకాయన మొన్నటిదాక మన పార్టీలోనే ఉన్నాడు కదా? పార్టీలో పదవులేం ఇవ్వకపోవడం వల్ల దీక్షకు కూర్చున్నడని తెలిసింది. ఇంకో పిలగాడు దీక్షల కూర్చుండి గాంధీ దవాఖాన్ల చేరిండు. నాకు తెలిసిన వ్యక్తే కాబట్టి ఏం పరీక్షరాస్తుండు.. మంచి కోచింగ్ ఇప్పిద్దామని ఆరా తీస్తే ఓ లీడర్ దీక్షచేస్తే బాగా పేరొస్తదని చెబితే దీక్షల కూర్చున్నడట.

**- జేఎన్టీయూలో ముఖాముఖిలో రేవంత్**

5

# నిందలేసిన రేవంత్.. భగ్గుమన్న యూత్

**రేవంత్ వ్యాఖ్యలపై ఆగ్రహం.. అర్ధరాత్రి అట్టుడికిన హైదరాబాద్**

* అశోక్‌నగర్‌లో అభ్యర్థుల మెరుపు ధర్నా.. దిల్‌సుఖ్‌నగర్‌లో రోడ్డెక్కిన అభ్యర్థులు
* తక్షణమే గ్రూప్స్ పోస్టులు పెంచాలని డీఎస్సీ వాయిదా వేయాలని డిమాండ్
* ఆర్టీసీక్రాస్ రోడ్డు దిగ్బంధం.. ఆందోళనతో కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్
* గ్రూప్స్ అభ్యర్థి నిత్యమైత్ర ఆత్మహత్యాయత్నం.. గాంధీ దవాఖానకు తరలింపు
* సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు.. భారీగా మోహరించిన పోలీసు బలగాలు

హైదరాబాద్, జూలై13 (నమస్తే తెలంగాణ)/చిక్కడపల్లి : మొన్న తలకుమాసినోళ్లే ఆందోళన చేస్తున్నరని, నేడు ఏ పరీక్ష రాయనోళ్లు.. ఏ ఉద్యోగానికి పోటీపడనోళ్లు దీక్షలు చేస్తున్నరని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిరుద్యోగులు భగ్గుమన్నారు. 'రాజకీయ పార్టీల ప్రోద్బలంతోనే ధర్నాలు చేస్తున్నారు.. నిరసన తెలిపేటోళ్లంతా అభ్యర్థులు కాదు' అని మాట్లాడడంపై మండిపడుతున్నారు. 'కొన్ని రాజకీయశక్తులు, కొచింగ్ సెంటర్ల యాజమాన్యాలే పరీక్షల వాయిదా కోరుతున్నయ్. నోటిఫికేషన్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తం.' అంటూ జేఎన్టీయూ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిందారోపణలు చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ అభ్యర్థులు రోడ్డెక్కారు. గ్రూప్స్ పోస్టులు పెంచాలని, గ్రూప్-1మెయిన్స్‌లో 1:100 విధానం అమలు చేయాలని, గ్రూప్-2తోపాటు డీఎస్సీ వాయిదా వేయాలని కొద్దికాలంగా ఉద్యమిస్తున్నా పట్టించుకోకుండా నోటిఫికేషన్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని మొండికిపోవడంపై కన్నెర్రజేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్,

2వ పేజీలో

# మా భూమి మాకే!

## కాదని గుంజుకుంటే భూమికి భూమి ఇవ్వాల్సిందే

* రీజినల్ రింగ్ రోడ్డుకు భూములిచ్చేది లేదు
* పాత అలైన్‌మెంట్ కాకుండా కొత్తది చేస్తుండ్రు
* ఉన్న భూమంతా పోతే మేమెట్ల బతకాలె?
* ఎంత భూమి పోతే అంతభూమి ఇవ్వండి
* 'ట్రిపుల్ ఆర్' వద్దని రైతుల ఆందోళన
* మెదక్ జిల్లా రెడ్డిపల్లి వద్ద ఎన్‌హెచ్‌పై రాస్తారోకో
* శివ్వంపేట మండలం రత్నాపూర్‌లో సర్వే అడ్డగింత
* అన్నదాతల ఆగ్రహంతో వెనుదిరిగిన అధికారులు
* ప్రభుత్వానికి నివేదిస్తామన్న నర్సాపూర్ ఆర్డీవో

మాకున్న ఐదెకరాల భూమి ట్రిపుల్‌ఆర్ రోడ్డులో పోతున్నదని రందివట్టుకున్నది. మొత్తం పొలం రోడ్డులో పోతే మా గతి ఏంగావాలె? మేమెట్ల బతకాలె? భూమికి భూమి ఇచ్చి న్యాయంజెయ్యండ్రి సారూ

**-కర్న కమలమ్మ, బాధితురాలు, రత్నాపూర్ (మెదక్ జిల్లా)**

సిద్దిపేట, జూలై 13(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/నర్సాపూర్/శివ్వంపేట : రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూములు ఇచ్చేది లేదని, ఒకవేళ తప్పదంటే భూమికి భూమి ఇవ్వాలని రైతులు ఎదురుతిరిగారు. తమకు ఆధారంగా ఉన్న కొద్దిపాటి భూములను లాక్కుంటే ఎట్లా బతకాలి అని సర్కారును నిలదీశారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామ రైతులు రెడ్డిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం బైఠాయించి పెద్ద ఎత్తున రాస్తారోకో చేశారు. దీంతో రహదారిపై వాహనాలు పెద్దసంఖ్యలో నిలిచిపోయాయి. శివ్వంపేట మండలంలోని రత్నాపూర్‌లో ట్రిపుల్‌ఆర్ కోసం సర్వేకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. కొందరు అధికారుల కాళ్లపై పడి వేడుకున్నారు. 'మీ కాళ్ల

5వ పేజీలో



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం రత్నాపూర్‌లో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి కాళ్లపై పడి భూమికి భూమి ఇవ్వాలని వేడుకుంటున్న మహిళా రైతు కర్న కమలమ్మ

## ఎమ్మెల్యేలకు మీ రేటు ఎంత?



**రాహుల్‌ను నిలదీసిన కేటీఆర్**

3

* కర్ణాటకలో బీజేపీ చేస్తున్నదే ఇక్కడ మీరూ చేస్తున్నారా? అని ప్రశ్న
* రాష్ట్రంలో రేవంత్ ట్యాక్స్ సినిమా కలెక్షన్లను మించిపోతున్నదని ఆరోపణ

## కాంగ్రెస్‌లా మనమూ తప్పులు చేస్తే ఎలా?

* అలాగైతే పవర్‌లోకి వచ్చి లాభముండదు
* బీజేపీకి కేంద్ర మంత్రి గడ్కరీ హెచ్చరికలు

7

## యూపీ బీజేపీలో తిరుగుబాటు: అఖిలేశ్






# ఆ పింఛన్ వాపస్ ఇవ్వాల్సిందే



కొత్తగూడెం పట్టణంలోని బాబాక్యాంపునకు చెందిన దాసరి మల్లమ్మ

* ఆసరా సొమ్ము తిరిగివ్వాలని హుకుం
* 1,826 మందికి రికవరీ నోటీసులు
* ఆసరా పింఛన్ల తొలగింపు షురూ
* కొత్తగా ఇస్తామని పాతవాటికి పాతర
* అధికారుల నిర్లక్ష్యానికి వృద్ధులు బలి

హైదరాబాద్, జూలై 13 (నమస్తే తెలంగాణ): వృద్ధులకు అండగా నిలిచేందుకు కేసీఆర్ ప్రభుత్వం అందజేసిన ఆసరా పింఛన్లను వెనక్కి తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. తాము అధికారంలోకి వస్తే పింఛన్ల మొత్తాన్ని రూ.రెండు వేల నుంచి రూ.నాలుగు వేలకు పెంచుతామన్న హామీని నెరవేర్చకపోగా, ప్రస్తుతం వస్తున్న పెన్షన్లకే ఎసరు పెడుతున్నదని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతరాహిత్యంతో జరిగిన తప్పిదాలకు వారిని బాధ్యులను చేయకుండా పండుటాకులపై విరుచుకుపడుతున్న తీరు విమర్శలకు తావిస్తున్నది. రెండేసి పింఛన్లు తీసుకుంటున్నారంటూ పలువురు వృద్ధులకు నోటీసులు జారీ చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం

6వ పేజీలో

# 222 రోజులు 32 వేల కోట్లు

* **రేవంత్ సర్కారు చేసిన అప్పు ఇదీ**
* **మంగళవారం మరో రూ. 2 వేల కోట్లు**
* **రిజర్వుబ్యాంకు నుంచి పొందే యత్నం**
* **20 రోజుల క్రితమే రూ. 2,000 కోట్లు**
* **రోజుకు ఏకంగా రూ.144 కోట్ల అప్పు**

హైదరాబాద్, జూలై 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి అప్పులతో నెట్టుకొస్తున్న కాంగ్రెస్ సర్కారు.. మరో రూ.2000 కోట్ల రుణం తీసుకోవడానికి చర్యలు చేపట్టింది. ఈ నెల 16న మరో రూ.2000 కోట్ల అప్పు సమీకరించుకునేందుకు కసరత్తు మొదలుపెట్టింది. వెయ్యి కోట్ల విలువైన బాండ్లను 12 ఏండ్లకాలానికి, మరో వెయ్యి కోట్ల విలువైన బ్లాండ్లను 16 ఏండ్ల కాలానికి రాష్ట్ర ఆర్థికశాఖ ఆర్బీఐకి జారీచేసింది. ఈ బాండ్లను ఈ నెల 16న ఆర్బీఐ వేలం వేయనున్నది. అనంతరం ఆ మొత్తం

6వ పేజీలో






## కరెంట్ కోతలపై గిరిజనుల కన్నెర్ర

* **సబ్ స్టేషన్ ఎదుట బైఠాయింపు**
* **మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఘటన**
* **పెద్దపల్లి జిల్లా మంథనిలో మహిళల ధర్నా**

5



మెదక్ జిల్లా అల్లాదుర్గం సబ్‌స్టేషన్ వద్ద రాస్తారోకో చేస్తున్న గిరిజనుల వద్దకు వచ్చి విద్యుత్తు అధికారులతో మాట్లాడుతున్న ఏఎస్సై దేవిదాస్